నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
12 జనవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా


# పల్నాడు జిల్లాలో ఓటర్లు వీరే

- జిల్లాలో 19 26 పోలింగ్ కేంద్రాలు
- వివిధ కారణాల చేత తొలగించబడిన ఓట్లు 1,10,370
- గురజాల నియోజకవర్గంలో అత్యధికం గా 22,441
- పిడుగురాళ్ల నియోజకవర్గంలో అత్యల్పంగా 7,128
- నూతనంగా చేర్పించబడిన ఓటర్లు 1,08,507
- మాచర్ల నియోజకవర్గం లో అత్యధికంగా 19,064
- చిలకలూరిపేట నియోజకవర్గంలో అత్యల్పంగా 12429
- డబల్ ఎంట్రీ ఓట్లు 11,777
- వికలాంగులు , అందులు, 80సం. పైబడిన వారికి హోమ్ ఓటింగ్ పద్ధతి అమలు
- వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ శివ శంకర్

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ప్రశాంత వాతావరణంలో రానున్న ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో అన్ని జిల్లాల పర్యటన అనంతరం ఎలా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పలనాడు జిల్లా ఓటర్ల సంక్షిప్త సమాచారాన్ని గురువారం నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 2023 డిసెంబర్ 31వ తేదీ నాటికి 23,26,664 మంది జనాభా ఉన్నారని అన్నారు. అందులో 17,09,011 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. జిల్లాలో మిగతా 3వ పేజీలో






- జపం చేస్తున్న ప్రధాన పార్టీలు
- బీసిలలో రాజకీయ చైతన్యమే ప్రధాన కారణం
- యువత ఆలోచనలకు అనుగుణంగా అడుగులు
- పార్టీల పరంగా సామాజిక సంఘాల ఏర్పాటు
- వారి సంక్షేమం కోసం 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన వైసిపి
- రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తామంటోన్న టిడిపి
- బీసీల్లో రెండు లేదా మూడు కులాలకే ప్రాధాన్యత నిస్తున్న పార్టీలు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

కాలం మారుతోంది. అందుకునుగుణంగా సమాజంలో కూడా మార్పు వస్తుంది. శాస్త్ర,సాంకేతికంగా అభివృద్ధి చెందుతోన్న నేపథ్యంలో యువత ఆలోచనలో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సమాజ అభివృద్ధితోపాటు తాము కూడా అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలన్న భావన ప్రతి సామాజిక వర్గంలో కన్పిస్తుంది. ఈ నేపథ్యంలో యువత ఆలోచనలు పసిగట్టిన రాజకీయ పార్టీలు జనాభా ఎక్కువగా ఉన్న బీసిలను దగ్గరకు తీసుకుంటున్నాయి. బీసి ఓటు బ్యాంకు లేనిదే విజయం మిగతా 3వ పేజీలో





# ఏపీ ఎన్నికల విధులకు టీచర్లు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

టీచర్లను ఎన్నికల విధుల్లోకి తీసుకునేందుకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేస్తుంది. ఎన్నికల విధులకు సచివాలయ సిబ్బంది సరిపోరని నిన్న సీఈసీ సమావేశంలో అధికారులు ప్రస్తావించారు. ఈ క్రమంలో సీఈసీ ఆదేశాలతో డీఈవో లకు ఏపీ సీఈఓ ఆదేశాలు జారీ చేశారు. రేపటిలోగా టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను ఈసీ నియమించనుంది.



# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జూద క్రీడ లాంటి కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రవిశంకర్ రెడ్డి హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం అందుతున్న నేపథ్యంలో ఎస్పీ ఈ ప్రకటన చేశారు. పల్నాడు జిల్లాలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, గుండాట, జూదము నిర్వహించుకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. పోలీస్ వారి ఆజ్ఞలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ మిగతా 3వ పేజీలో

- నిషేధాజ్ఞల దిక్కరిస్తే చట్టపరమైన చర్యలు
- అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆదేశం
- పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి



## ఘనంగా గీతమ్స్ లో సంక్రాంతి సంబరాలు



వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోని సిద్ధార్థ నగర్ లో ఉన్న గీతమ్స్ హై స్కూల్ నందు గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. బాలికలకు తెలుగుదనం ఉట్టిపడేలా రంగురంగుల రంగవల్లికల పోటీలను నిర్వహిం చారు. విద్యార్థినిలు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు చుట్టూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణాన్ని తలపించారు. ఈ సందర్భంగా మాలపాటి కోటిరెడ్డి సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు . కార్యక్రమం లో ప్రిన్సిపల్ ఎం కృష్ణవేణి,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాండిల్స్ ర్యాలీ




వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణం లో గల సురేష్ మహల్ రోడ్డులోని అంగ నవాడి శిబిరంలో 31వ సమ్మె జరిగింది. 30వ రోజు రాత్రి అంతా టెంటు లోని నిరసన తెలియజేశారు క్యాండిల్స్ ర్యాలీ చేస్తూ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసించారు రాత్రి వేళ కూడా అంగన్వాడీలు శిబిరంలో ఆడవాళ్లు సమ్మె చేస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా అంగన్ వాడి అక్కచెల్లెమ్మలు నడి రోడ్డు మీద కుటుంబాలు వదిలి సమ్మె చేస్తుంటే వాళ్ళ గోడు ముఖ్యమంత్రి కి పట్టదా అంగన్వాడీలంటే ఎందుకం త వేము కొత మీకు ఎందుకు అంగనవాడి సమస్యలు పట్టడం లేదు అంగ న్వాడీలు తలచుకుంటే ఏమైనా చేస్తారు అని రాష్ట్రమంతా చెప్పుకుంటుంటే మీరు మాత్రం ఎందుకు ఇలా ఉన్నారు అని నిలదీశారు 31 వ రోజు సంద ర్భం గా క్యాండిల్స్ తో 31వ ఆకారం ఏర్పాటు చేశారు . కార్యక్రమానికి యుటి ఎఫ్ టీచర్స్ రవికుమార్ రమేష్ బాబు నాగేంద్రుడు అజయ్ కుమార్ రామా రావు మల్లికార్జున రావు జిలాని డివైఎఫ్ నాయకులు ఎం సుబ్బారావు సిఐ టియు నాయకులు హనుమంత రెడ్డి శివరామకృష్ణ బి వెంకటేశ్వర్లు అంగ న్వాడి జిల్లా కోశాధికారి ఏ లక్ష్మీప్రసన్న సెక్టార్ లీడర్స్ పి ఉమా శంకరి జి పద్మ సిహెచ్ గాయత్రి డి శ్రీదేవి నగరాజకుమారి జై సూర్య కృష్ణకుమారి నిర్మల అంగలకుదురు ఆంజనేయులు నాసరమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

## నగేష్ మరణం పార్టీకి తీరనిలోటు ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
చిలకలూరిపేట పట్టణ సంజీవనగర్ వాస్తవ్యులు, వైసిపి పార్టీ అభిమాని మద్దుమాల కోటయ్య కుమారుడు నరేష్ నిన్న జరిగిన యాక్సిడెంట్ లో స్వర్గస్తులైనారు. గురువారం వారి స్వగృహం వద్ద ఉంచిన వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి,ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొని చిన్న వయస్సు లోనే ఇలా జరగడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారివెంట లిశ్యాంసన్ ,శరత చంద్ చిట్టిబాబు ,మూకిరి కోటి ,మస్తాన్ తదితరులున్నారు.

# అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం పొందిన రాజేష్‌నాయుడు



బుక్కాపురం(నాదెండ్ల): మేజర్‌న్యూస్
శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానానికి తరలివెళ్లే అయ్యప్ప మాలధారణ చేసి న స్వాముల ఇరుముడి మహోత్సవం గురువా రం నాదెండ్ల మండలంలోని బుక్కాపురం రామాల యంలో అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప మాల ధరించి 41 రోజుల పాటు అత్యంత కఠిన దీక్షలు చేబూనిన సుమారు 45 మంది అయ్యప్పలు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణఘోష చేస్తూ భక్తి పారవశ్యం నడము వైభవంగా యిరుముడి కార్యక్రమాన్ని కొనిసాగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త పాల్గొన్నారు. స్వాములకు పూలమాలలు వేసి ఆశీర్వాదం పొందారు. బిక్ష వేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడుమాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు అని తెలిపారు. మాలధారణ చేసిన స్వాములందరూ అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకుని మొక్కలు చెల్లించుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరారు. కార్యక్రమంలో నాదెండ్ల మండల జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవికుమార్, చట్టాల రమేష్, అల్లం ఆంజనేయులు, అల్లం తిరుపతయ్య, చట్టాల కృష్ణ, గ్రామ వైఎస్సార్‌సీపీ ప్రెసిడెంట్ చట్టా ల గోపాలస్వామి, అల్లం కృష్ణారావు, మాడా రామా ంజనేయులు, చట్టాల నాగరాజు, అల్లం సాంబ శివరావు, మాజీ ఎంపీటీసీ చట్టాల రంగారావు పాల్గొన్నారు.

## శివకుమారి మృతికి నివాళులర్పించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
చిలకలూరిపేట పట్టణంలోని మంచినీటి చెరువు వద్ద ఉన్న టిడ్కో గృహ సముదాయంలో మేకపోతుల జగన్నాధ రావు భార్య శివకుమారిఅనారోగ్యంతో మృతి చందగా . సమాచారం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు శివకుమారి మృతికి సంతాపం ప్రకటించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, నాయకులు గాలి బుచ్చయ్య, సాపా సైదా వలి, పుల్లగూర భరత్, మల్లెల కోటేశ్వరరావు, బొంతా రమణయ్య, కేశం దుర్గాప్రసాద్ తదితరులు శివకుమారి పార్థివదేహానినివాళులర్పించారు. మట్టిఖర్చులకు ఆర్థికసాయం చేశారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ



పిడుగురాళ్ళ రూరల్, మేజర్‌న్యూస్
మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముదేల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరిగింది. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జి జోషఫ్ కుమార్, డీవీవో,అల్లు పిచ్చిరెడ్డి,ఎంపిడిఓ జి కాశయ్య,రాష్ట్ర ఎస్టిఎం, ఎస్ఆర్పి,డి ఆర్పిఎస్, ఈజీఎస్ సిబ్బంది అన్ని గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్
పట్టణంలోని వడ్డే ఓబన్న 217 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు కందులూరు శివయ్య, సినీ నటుడు శివరాత్రి శివ,27 వార్డు కౌన్సిలర్ తురక ముక్కంటి,33 వార్డు కౌన్సిలర్ ఉప్పు వెంకటేశ్వర్లు,ఇర్ల గురుస్వామి,వేముల సాంబయ్య,కొమెర శ్రీను,దేవళ్ల నాగ రాజు, వేముల బాబురావు,పట్టణ వడ్డె రాజులు మల్లెల వెంకటేశ్వర్లు,గోగుల వెంకటేశ్వర్లు,ఓర్సు దుర్గారావు,చల్ల నాగేశ్వరావు,చల్లా శ్రీనివాసరావు,వల్లపు వెంకటేశ్వర్లు,బండారు రాజు,గుంజ గురవయ్య,కందులూరి శ్రీనివాసరావు, దేవళ్ళ రామారావు,దేవళ్ల మల్లేశ్వరరావు, కుంచపు తిరుపతయ్య,వడ్డె రాజుల యువజన విభాగం కందులూరి వెంకటేశ్వరరావు,తన్నీరు బాలనాగరాజు, కుంచపు వెంకటేశ్వర్లు,చల్ల తిరుపతయ్య,చల్ల అంకమ్మ రాజు, రాజు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆశీర్వదించండి

**-కోయ రామారావు**



గురజాల, మేజర్‌న్యూస్
రానున్న సార్వత్రిక ఎన్నికలలో గురజాల నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కోయ రామారావు పోటీ చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని పల్నాడు కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో కోయ రామారావు మాట్లాడుతూ ఒక పేద కుటుంబం నుండి వచ్చిన నేను... పేదల కష్టాలు తీర్చేందుకు రాజకీ యాల్లోకి అడుగుపెడుతున్నానని....గురజాల నియోజకవర్గ ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# రాష్ట్రాన్నీ స్వర్ణయుగం చేయడం చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యం: కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ కోసూరు పర్యటనలో భాగంగా మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వెంటనే రాష్ట్రం నుండి తరిమే యాలని పిలుపునిచ్చా రు.ఇప్పటికే తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు "రా కదలిరా" ఎన్నికల శంఖారావం పేరుతో చేపట్టిన సభలకు లక్షలాదిమంది ప్రజలు హాజరవుతుండడం తో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం, జనసేన పార్టీల ప్రభుత్వం ఏర్పాటు కావడం తధ్యమని దానికనుగుణంగానే ప్రతి ఒక్క కార్యకర్త ఈ ప్రభుత్వం యొక్క అవినీతి అక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్నటువంటి కంపెనీలు ప్రభుత్వ ధన దాహాన్ని తట్టుకోలేక ప్రక్క రాష్ట్రం తరలి వెళ్లిన విషయం మనకు తెలిసినదే అని గుర్తు చేశారు.ఈ ప్రభుత్వం ఇసుక, మద్యం, మైనింగ్ ల్యాండ్ కబ్జాలు అనేక రకాలుగా దోచుకున్నది చాలదన్నట్టు, భూ హక్కు చట్టం తీసుకువచ్చి మన భూములను కూడా తనకాపెట్టే ఆలోచనలో ఉందని, ఇదే జరిగితే మనది అని చెప్పుకోడానికి ఏమీ మిగిలి ఉండే పరిస్థితి లేదని, కాబట్టి ప్రజలందరూ కూడా ఈ విషయంపై ఆలోచన చేయాలని కోరారు.ప్రభుత్వానికి రద్దులు, కూల్చివేతలు, అక్రమ కేసులు తప్ప మరి ఏమి తెలియదని, విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ గురించి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు.మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్న ,ఈ రాష్ట్రాన్ని స్వర్ణ యుగం చేయాలన్న అది ఒక చంద్రబాబు నాయుడు కే సాధ్యమని, అందుకే ప్రజలందరూ కూడా విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలందరూ కలిసికట్టుగా ఈ ప్రభుత్వంపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో ఓటర్లు వీరే

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక సారాంశ సవరణ-2024 కార్యక్రమ ద్వారా ఇప్పటివరకు 1,08,507 నూతన వోటర్లుగా నమోదు చేయగా 1,01,370 ఓట్లు తొలగించడం జరిగిందన్నారు. వి.వి.ప్యాట్స్ 130 శాతం అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలోని 1926 పోలింగ్ కేంద్రాలలో అసోసియేట్ మినిమం వెసిలిటీస్ (ఫర్నీచర్, లైట్స్, ర్యాంప్, మరుగుదొడ్లు, త్రాగు నీరు) ఏర్పాటు చేశామన్నారు. 26,083 మంది దివ్యాంగులు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. జిల్లాలో 25,590 మంది 80 సంవత్సరాల వయసు గల వోటర్లు మరియు 100 సంవత్సరాలు నిండిన వారు 58 మంది ఉన్నారన్నారు. జిల్లాలో మొత్తం 23,26,664 మంది జనాభా ఉన్నారన్నారు. అందులో 17 9011 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. ఈనెల 12 వ తేది నుండి ఫ్రీజింగ్ ఉంటుందని, జనవరి-22 న మదర్ రోల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో లోపాలు గుర్తించినట్లయితే తన దృష్టికి తీసుకువచ్చి లోపాలు పరిష్కారం ఎయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించడానికి తమ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 10.01.2024 నాటికి 6376 మంది చెంచులలో 3998 మంది ఓటుహక్కు కలిగిఉన్నారు.

**హోమ్ ఓటింగ్ విధానం అమలు**

కేంద్ర ఎన్నికల సంఘం రానున్న ఎలక్షన్‌లో దివ్యాంగులకు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, అందులకు ప్రత్యేక సదుపాయాన్ని కల్పించింది. పిడబ్ల్యుడి ఓటర్లు చేసుకునే వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు.

# జయహో 'బీసీ'

(మొదటి పేజీ తరువాయి)

సాధించలేమన్న విషయాన్ని గ్రహించిన వైసిపి, టిడిపి, బీజేపి, జనసేన పార్టీలు రానున్న సార్వత్రిక ఎన్నిల్లో విజయమే లక్ష్యంగా బీసి జపం చేస్తున్నాయి. బీసీలు టిడిపికి పేటెంట్ హక్కు అని ఆ పార్టీ నేతలు చెపుతుండగా, ఇన్ని రోజులు వారిని ఓటు బ్యాంకుగానే టిడిపి చూసిందని బిసీలంటే బ్యాక్ బోన్‌గా మార్చఇన ఘనత మాదే నంటూ వారి సంక్షేమం కోసం 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వారి జీవన ప్రమాణాలు పెంచామని, రాజకీయంగా వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించామని వైసిపి చెపుతోంది. కాగా, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం పరితపిస్తున్న టిడిపి మిని మ్యానిఫెస్టోలోసైతం బీసీల ప్రస్తావన తీసుకువచ్చింది. టిడిపి అధికారం లోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని కొత్త పల్లవి అందుకుంది.అయితే రక్షణ చట్టం అంటే ఎస్సీ,ఎస్టీ చట్టం తరహాలో బీసి చట్టమా..?లేక మరేదైనానా అని బీసి సంఘాలు యోచిస్తున్నాయి. ఇదిలావుండగా, వైసిపి బీసిల కోసం ఏర్పాటు చేసిన కార్పోరేషన్లు నిదులు లేక కునారిళ్ళుతున్నాయి. కొన్ని కార్పోరేషన్లకు కార్యాలయాలు కూడా లేవన్న ఆరోపణలు ఉన్నాయి. రాజకీయంగా వారికి అన్నీ విధాల పదవులు వచ్చాయే కాని వాటికి సరైన ప్రాతినిధ్యం లభించలేదన్నఆ భావన కూడా బీసీలలో వ్యక్తమవుతోంది. కాగా ఇంతకాలం బీసీలంటే టిడిపికి పేటెంట్ హక్కుగా భావించే తెలుగుదేశం ఆయా వర్గాలకు ఏమి చేసిందన్న భావన కూడా వ్యక్తమవుతోంది. రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

**పార్టీల పరంగా సామాజిక సంఘాల ఏర్పాటు:**

పార్టీల పరంగా ఇప్పటికే సామాజిక సంఘాల ఏర్పాటు చేసుకున్న ప్రధాన పార్టీలు ఆయా వర్గాలకు సంబంధించి అందరినీ ఏకం చేయాలని భావిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా అవకాశం కల్పిస్తామని చెపుతూ పార్టఈలోని బిసిలను సమాయత్తం చేస్తున్నారు. ఇటు పాలక పార్టీ ,అటు ప్రతిపక్ష పార్టీలకు సంబందించి బీసి ఓట్లను పరిశీలిస్తే ప్రధాన పార్టీలకు సమానంగా ఉన్నారన్న వాదన ఉంది. అయితే రాష్ట్ర రాజకీయాలలో బీసి కులాలు 96 ఉన్నఅయని చెప్పినప్పటికీ ఏపి కులాలు ఎంత శాతం ఉన్నఆయన్న విషయంలో వైసిపి బీసి అధ్యయన కమిటీ ఛైర్మన్,ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ జంగా కృష్ణమూర్తి రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసి ఏ బిసి కులం ఎంత వరకు ఉంది. వారి జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయన్న విషయాన్ని రిపోర్టు రూపంలో అందించడం పూర్తి స్థాయి సక్సెస్ సాధించారు. దీంతో కొన్ని కులాలకు వైసిపి రాజకీయ ప్రాధాన్య కల్పించడంతో ఆయా వర్గాలు వైసిపి వైపు మళ్ళాయి.దీంతో 60 బీసి కులాలు తమవైపే ఉన్నాయన్న భావనలో వైసిపి ఉంది.

**బీసీలలో రెండు,మూడు కులాలకే ప్రాధాన్యత:**

బీసి కులాలకు సంబంధించి రాజకీయ ప్రధాన్యత రెండు లేదా మూడు కులాలకే అధిక ప్రాధాన్యత లభిస్తుందన్న భావన బీసీ వర్గాల్లోనే ఉంది. బీసీలలో ఆర్ధికంగా ఉండటంతో పాటుగా ఓట్ల పరంగా ఎక్కువగా ఉన్న రెండు మూడు కులాలకే ప్రధాన పార్టీలు ప్రాధాన్యత కల్పిస్తున్నాయి. ముఖ్యంగా యాదవ, గౌడ కులాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. ఇక తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో మున్నూరు కాపు తదితర కాపు వర్గాలను పరిగణలోకి తీసుకుని రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్నారన్న భావన కూడా వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా రానున్న ఎన్నికలు బీసీల ఓటు బ్యాంకుతో గట్టెక్కాలన్న భావనతో అన్నీ పార్టీలు బీసి జపం చేస్తున్నాయి.

# దూసుకుపోతున్న టీడీపీ : డాక్టర్ అరవిందబాబు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పిలుస్తోంది రా... కదలిరా అనే కార్యక్రమం పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పిలుపుతో వెల్లువెత్తినత్తి జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకుని పోతుందన్నారు. టీడీపి సభలకు వచ్చే ప్రజలను చూసి తాడేపల్లి పిల్లి జగన్ కు వణుకుడు మొదలైందన్నారు. జగన్ ఓటమి భయమే తెలుగుదేశం పార్టీ తొలి విజయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంఖా మోగించడం ఖాయమని చదలవాడ ఆశ భావం వ్యక్తం చేశారు. వైసీపీ అవినీతి, అక్రమాల పై ప్రజలంతా కలిసికట్టుగా పోరాటం చేయాలని అవినీతి అక్రమాలను తరిమికొట్టి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ నమ్మించి అధికారంలోకి వచ్చాక యువత భవితను, రాష్ట్ర భవిష్యత్తును నట్టేట ముంచిన జగన్ రెడ్డిని దించేయడానికి ప్రజలంతా కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. జగన్ పాలనంత రాష్ట్రంలో విధ్వంసం అరాచకం తప్ప రాష్ట్ర అభివృద్ధికి జరిగింది ఏమీ లేదని రాష్ట్రంలో వైసీపీ గుండాలు తప్ప అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లకు కక్కుర్తితో రాష్ట్రంలో ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరిమికొట్టి యువకులను జగన్ రెడ్డి నిరుద్యోగులుగా మార్చేశారని దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగ కల్పన, రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో పాలన మారి పరిపాలన సంస్కరణలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. జగన్ ను దించేసి రాష్ట్రం నుంచి అవినీతిని తరిమికొట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధి పదంలో పయనించడానికి సహకరిద్దామన్నారు. అవినీతి అనకొండ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఓడించి నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి పట్టిన గ్రహణాన్ని తొలగిద్దామని అరవింద బాబు పిలుపునిచ్చారు.

# వైకాపా ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం : అర్తిమళ్ల రమేష్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వంలో బీసీలకు అన్యాయమే తప్ప ఎటువంటి ప్రయోజనం వనకూరలేదని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ ధ్వజమెత్తారు. పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పెదకూరపాడు మండల తెదేపా బీసీ సంఘ నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 24వ తేదీన పెదకూరపాడు లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో జయహో బీసీ మహాసభ ఉంటుందని, మండల వ్యాప్తంగా బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలపై గల మెత్తాలన్నారు. ఈ సందర్భంగా తెదేపా బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర శాలివాహన కమిటీ సభ్యులు మోదుగుల చంద్రం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోరంపల్లి నరేంద్ర లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక రాక్షస పాలన సాగుతుందని వైకాపా నాయకులకు తప్ప ఎవరికీ స్వేచ్ఛ లేదని ఆరోపించారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. వైకాపా బీసీల అలచివేత ప్రభుత్వం అని బీసీల ఓట్లతో నెగ్గి వారినే ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నాలుగున్నర ఏళ్లుగా బీసీ కార్పొరేషన్ నుంచి ఒక్కరికి రుణం మంజూరు చేయలేదన్నారు. నిధులు లేకుండా ఎన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే మాత్రం ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు బీసీలే తగిన బుద్ధి చెప్పాలన్నారు... వైకాపా సర్కార్ బీసీలకు సంబంధించి 30 సంక్షేమ పథకాలు రద్దు చేసిందన్నారు. వైకాపా పాలనలో సామాజిక న్యాయం ఎండమావే అన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిలిటరీ మౌలాలి, జిల్లా కార్యవర్గ కార్యదర్శి ముంతాజ్, బలుసుపాడు గ్రామ సర్పంచ్ నల్ల మేకల సాంబశివరావు, తుమాటి ఏడుకొండలు, కనిగండ్ల సర్పంచ్ , కోరంపల్లి వెంకటరామయ్య పొదపాడు పార్టీ ప్రెసిడెంట్ షేక్ నబీ సాహెబ్ కంభంపాడు సీనియర్ నాయకులు చిరంజీవి ఏడుకొండలు కళ్ళు కృష్ణయ్య అనుముల వెంకట్రావు అవ్వారి ప్రసాదు ముసాపురం పార్టీ ప్రెసిడెంట్ బత్తుల రమేష్ బత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 24న పెదకూరపాడులో జయహో బీసీ మహాసభ

# కేశినేని నాని దృహంకారి

**- రాజకీయ జీవితాన్ని ఇచ్చిన వారిపైనే విమర్శలు - ధృతరాష్ట్ర కౌగిలిలోకి వెళ్లిన కేశినేని**
**- టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి**



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ధృతరాష్ట్రుని కౌగిలిలోకి వెళ్లిన విజయవాడ ఎంపీ కేసినేని నాని దృహంకారుడని టిడిపి జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన నేతలని విమర్శించే స్థాయికి దిగజారాయిడన్నారు. పాదయాత్రతో ప్రజానాయకుడిగా యువ హృదయాలలో చోటు చేసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని విమర్శించడానికి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో జరుగుతున్న బలహీన వర్గాల పై దాడులు వేధింపులు అక్రమ కేసులు దౌర్జన్యాల్ని ఎదుర్కోవటానికి ప్రజల్ని చైతన్య పరచడానికి ప్రజలలో మనోధైర్యం కలిగించడానికి ధైర్యంగా ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేపట్టిన లోకేష్ ప్రజలందరూ దీవించారన్నారు. విజయవాడ వదిలిపెట్టని నోటి దూల ఎంపీ అని ప్రజలందరూ భావిస్తున్న కేసినేని నాని ప్రజానాయకుడుగా మారిన లోకేష్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత మూడు సంవత్సరాలుగా నీకు బీఫారం ఇచ్చిన నీకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన నిన్ను పార్లమెంటు సభ్యుడు పంపిన చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని నీవు ఏ విధంగా అవమానం పరుస్తున్నావో ప్రజలందరూ గమనిస్తున్నా రన్నారు. పార్టీ కార్యకర్తలు అందరూ కూడా నీ వైఖరిని వేయి కళ్ళతో చూశారు నీకు కచ్చితంగా ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పడానికి కసితో ఉన్నారన్నారు. గజ్జి కుక్కలన్నీ ఒక చోట చేరినట్టు నీవు జగన్ పంచన చేరటం ఆశ్చర్యం కాదు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై భవిష్యత్తు పార్టీ నేత లోకేష్ గారిపై నీవు కారు కూతలు కూస్తే నీ బతుకు బయట పెట్టడానికి పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సిద్ధంగా ఉన్నారన్నారు.

# జిల్లాలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా నిషేధించిన కోడిపందాలు, జూదము, గుండాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలెవరూ కూడా ఎటువంటి జూద క్రీడలు నిర్వహించవద్దని కోడి పందాలను ప్రోత్సహించవద్దని హెచ్చరికలు జారీ చేశారు. కోడి పందాలు ఆడినా లేదా ఆడుటకు బరులు ఇచ్చినా, నిర్వహించినా, పాల్గొన్నా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో కోడిపందాలు నిర్వహించిన మరియు ఆడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని తెలియ జేశారు. సంక్రాంతి పండుగను మంచి వాతావరణంలో, సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవడం అనేది మన సంస్కృతి అన్నారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- అంగన్వాడీల ను మోసం చేసిన జగన్
- ఎమ్మెల్యే కే రెండు ప్రాంతాల్లో ఓట్లు: మాజీ ఎమ్మెల్యే జీవి




వినుకొండ, మేజర్‌న్యూస్

అవినీతి సొమ్ముతో అన్ని చేస్తామంటే ప్రజల నమ్మరని వినుకొండ మాజీ శాసనసభ్యులు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలని కొత్త పరిశ్రమలు కళాశాలలు ఎక్కడ చూపాలని ప్రశ్నించారు. కాకి లెక్కలు వద్దని ప్రజలను నమ్మించేందుకు అబద్దాలు ఆడొద్దని సూచించారు. వరికపూడి సెలా కు ఒక ఇటిక అయినా పెట్టారా అని ప్రశ్నించిన ఆయన టిడిపి హయాంలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామని గోదావరి జలాల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని వాటిని మంట కలిపి నేడు వాటిని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. శాశ్వత మంచినీటి పరిష్కారానికి వినుకొండ నియోజకవర్గం లో ప్రారంభించేందుకు నిధులు చేస్తే వాటిని ఎందుకు చేయలేకపోయారు సమాధానం చెప్పాలని తెలిపిన ఆయన వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇటీవల జరిగిన సర్వేలలో 167 సీట్లు జనసేన టిడిపి సంయుక్తప్రభువుతో ఏర్పడబోతుందని తేల్చిందన్నారు. ఏపీలో భూతద్దం చూసిన అభివృద్ధి కనపడటం లేదని పక్క రాష్ట్రాల్లో అభివృద్ధిని చూసి ప్రజలు అవాక్కవుతున్నారు. నిరుద్యోగులు యువత ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని జగన్ ఇచ్చిన హామీలను 90 శాతం వైఫల్యం చెందారని కేవలం అభివృద్ధి చేశారని తెలిపిన ఆయన రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలని ఉద్యోగం కావాలంటే చంద్రబాబునాయుడు అవసరం ఎంతైనా ఉందన్న ఉద్దేశంతో రా కదలిరా తెలుగుదేశం కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు సభలకు లక్షలాదిగా ప్రజలు స్వతహాగా తరలివస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న జన సందోహాన్ని చూసి జగన్ వెన్నెలెక్కిపోతున్నారని ఓటమి ఖాయమని తెలుసుకున్న జగన్ తులసినిల ఆశ దింపుడు కళ్ళం బ్రహ్మ లో ఉన్నారని తలకిందులైన మరో 87 మంది కొత్త ఎమ్మెల్యేలను మార్పులు చేర్పులు చేసిన జరిగే శూన్యమని ప్రజలే వద్దనుకుంటే ఎన్ని మార్పులు చేర్పులు చేసిన ప్రయోజనం ఉందని తెలిపారు బ్రాందీ విస్కీ బ్రాకెట్ మైనింగ్ మట్టి మాఫియా ఉండి గుండ్లకమ్మ నుండి అమరావతి జరిగిన అవినీతిలో కురిగిపోయిన ఎమ్మెల్యేలు ఎంత పోరాటం చేసిన ఎన్ని ప్రగల్బాలు పలికిన ప్రయోజనం అన్నారు. అంగన్వాడీల పై యస్మ ప్రయోగించడం సిగ్గుచేటని అది వారిపై వర్తించదని తెలిసి కూడా అక్కచెల్లెమల ఉసురు పోసుకొని వారిని సైతం మోసం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఊహకు చట్టం దుర్మార్గ మని ఒరిజినల్ పట్టాలను ఆస్తి పత్రాలను తాకట్టు పెట్టుకునేందుకే జగన్ ప్రభుత్వం కొత్త పందాలు ఎత్తుకున్నదని లేకుంటే ఒరిజినల్ పట్టాలు వారి దగ్గర జిరాక్స్ ప్రశ్నించిన ఆయన ఆ హక్కు చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని ఎడల కోర్టులో పిలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. దొంగే దొంగ అన్నట్లుగా నియోజకవర్గంలో పది నుండి 12 వేలకు పైగా ఓట్లు చేర్పించుకున్న ఘనత వైసిపిదని అందుకు ఉదాహరణగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకే నరస రావుపేటలో వారి కుటుంబం పేరున కొన్ని ఓట్లు వినుకొండ నియోజకవర్గం లోని వేల్పూ ర్ గ్రామంలో వారి కుటుంబంలో ఓట్లు ఉన్నాయని తెలిపిన ఆయన ఓటు కార్డు నెంబర్లతో జిరాక్స్ చూపిస్తున్నానని వాటిని పెట్టాలంటే కుదరదు అని తెలిపారు ఎన్నికల అధికారికి పూర్తి సాక్షాదారాలతో వివరించడం ఉన్నట్లు తెలిపిన ఆయన రెండు చోట్ల ఎమ్మెల్యే ఓట్లు వేయొచ్చా అని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే జీవీ రామనే ఎన్నికలలో పలనాడు జిల్లాలోని ఏడు ఎమ్మెల్యే స్థానాలను టిడిపి గెలుచుకోబోతుందని తెలిపారు. సమావేశం లో లగడపాటి వెంకటరావు మీ సల మురళి యాదవ్ ఆయుబ్ ఖాన్ పల్ల మీసాల దాసయ్య రాపర్ల జగ్గారావు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## “కన్నా” పై అవాకులు చావాకుల పేలితే సహించేది లేదు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



కన్నా లక్ష్మీనారాయణపై మంత్రి అంబటి రాంబాబుఅంబటి అవా కులు, చవాకులు పేలితే సహించేది లేదని న్యాయవాది బత్తుల ఆదినారా యణ అన్నారు. అంబటి తనకు టిక్కెట్ రాదనే అభద్రతా భావంతో బతుకుతూ.. కన్నా పై వైసిపి పార్టీ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరిం చారు. గురువారం ఎన్టీఆర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లీగల్ సెల్ సీనియర్ నాయకులు దివ్వెల శ్రీనివా సరావు మాట్లాడుతూ... వినో దం పేరుతో చట్ట విరుద్ధం అయిన లాటరీ టిక్కెట్లను అమ్మిచటం నేరమా కాదా...!? అంతేకాకుండా వ్యాలం టిర్లు, అదికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల చేత అమ్మించటం, వ్యాపారుల చేత అమ్మించటం మార్కె ట్లో వారికి ఉన్న విలువను దిగజా ర్చడం కాదా...!? నిన్ను నమ్మిన వారితో ఈ పని చేయించడం తప్పు కాదా..!? అని ప్రశ్నించారు. సత్తెన పల్లి నియోజకవర్గ ఎస్. సి సెల్ నాయకులు బొక్కా సంగీతరావు మా ట్లాడుతూ.... బిసి సామాజిక వర్గాని కి చెందిన వ్యక్తి ప్రమాద వశాత్తు మరణిస్తే దాని తాలూకు అతని కుటు ంబ సభ్యులకు ప్రభుత్వం అందించే నష్ట పరిహారం లో సగం వాటా అడి గిన అంబటి, నీవా కన్నా లక్ష్మీ నారా యణ గురించి మాట్లా డేది... ఆ నైతికత మీకు లేదన్నారు. చిన్న,చిన్న చేతి వృత్తులు చేసుకొని జీవనం సాగిస్తున్న మైనార్టీ వర్గం దగ్గర సైతం లాటరీ పేరుతో టిక్కెట్లను అంటగడు తున్నారని లీగల్ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు షేక్ జానీ ఖాజావలి అన్నారు. వ్యాపార వర్గాన్ని ఎంతో గౌరవం గా చూసే కన్నా ఎక్కడ, అడుగడునా వ్యాపార వర్గాన్ని మీ యొక్క వెట కారపు మాటలతో అందరిలో అవహే ళన చేసిన అంబటి మీరెక్కడ అని అన్నారు. సీనియర్ నాయకులు అనుమోలు జయరాం పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు పార్థవదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

లిచిలకలూరిపేట పట్టణ కుమ్మరికాలనీ వాస్తవ్యులు నల్లపనేని వెంకటేశ్వర్లు రాత్రి స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకొని వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారివెంట లిచెమిటిగంటి శివపార్వతి , నిడమానూరి హనుమంతరావు, తలాహ్ ఖాన్, ఖాజావలి లి తదితరులున్నారు.

## మద్దుమాల నరేష్ అంతిమయాత్రలో మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట మేజర్ న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన మద్దుమాల కోటయ్యగారి కుమారుడు మద్దుమాల నరేష్ బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. సంజీవనగర్‌లోని వారి స్వగృహం వద్ద ఉంచిన నరేష్ పార్థివ దేహాన్ని గురువారం సందర్శించిన మల్లెల రాజేష్‌నాయుడు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం నరేష్ అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, నాయకులు పంగులూరి వెంగళరాయుడు, కొచ్చర్ల కిషోర్, పుల్లగూర భరత్, సాపా సైదావలి, చెల్లి రాంబాబు, అల్లడి ఆదిబాబు, బండారు జయ, కొసరా కోటయ్య, కొణతం అబ్రహం, జమ్మలమడుగు కనకరాజు, కోడిరెక్క శేషయ్య, కందుల శ్యాంసంన్, బొందు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ స్ఫూర్తితో జగనన్న పాలన: మల్లెల రాజేష్ నాయుడు

- అంబేడ్కర్ కృషి భావితరాలకు తెలియాలనే రూ.404కోట్లతో స్మృతివనం
- చిలకలూరిపేట చేరుకున్న థ్యాంక్స్ యాత్ర



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

చిలకలూరిపేట భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌గారి స్ఫూర్తితో ముఖ్యమ మంత్రి జగనన్న రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుగ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నడిబొడ్డున... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి థ్యాంక్స్ చెబుతూ ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన జగనన్న అభిమానసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కావూరి జయకుమార్ ప్రారంభించిన థ్యాంక్స్ యాత్ర గురువారం చిలకలూరిపేట చేరుకుంది. మల్లెల రాజేష్ నాయుడు ఈ యాత్రకు సంఘీభావం తెలిపి యాత్ర చేపట్టిన జయకుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడు తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజలకు ఏ విధమైన పరిపాలన అందాలని ఆశించారో.. నేడు సీఎం జగన్ సరిగ్గా అదే బాటలో నడుస్తూ.. ఆ మహనీ యుని ఆశయాలు నిలబెడుతున్నారని చెప్పా రు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తూ.చ తప్పకుండా పాటిస్తోందని పేర్కొన్నారు. సమాజంలో దళి తులకు సమాన హక్కులు, సాధికారతకు అత్య ధిక ప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగనన్న వారి కోసం పలు పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. అంబేద్కర్ చేసిన కృషిని భావి తరాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతోనే జగనన్న విజయవాడలో ఏకంగా రూ.404 కోట్లతో అంబేద్కర్ స్మృతి వనాన్ని నిర్మించారని దీన్ని ఈ నెల 19వ తేదీన ప్రారంభించుకోబోతున్నామని వివరించారు. అనంతరం కావూరి జయకుమార్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన ఒంగోలులో ప్రారంభమైన థ్యాంక్స్ యాత్ర మొత్తం 10 రోజులపాటు ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో జరగనుందన్నారు. ఈనెల 19వ తేదీ నాటికి విజయవాడ స్వరాజ్ మైదానం వద్దకు యాత్ర చేరుకుంటుందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన కొనసా గుతోందని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా అన్ని వర్గాల సంక్షేమం, రాజకీయ పదవులలో న్యాయం వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతోందన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని.. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈనెల 19న జరగనున్న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ మహెూత్సవానికి అందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంగులూరి వెంగళరా యుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మైలా రాజేష్, నలమాల సుబ్బారావు, కావూరి బుల్లి, చప్పిడి బాల స్వామి, బొంతా రమణయ్య, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు గుంజి బాజి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక తెలంగాణల తదుపరి కాంగ్రెస్ పార్టీ విజయ లక్ష్యం ఆంధ్రప్రదేశే

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

బిజెపి ముక్త దక్షిణ భారత్ కార్యక్రమంలో భాగంగా తొలుత కర్ణాటకలో సాధించిన విజయ స్ఫూర్తితో తెలంగాణలో ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని విజయభేరి మోగించామని ఈ రెండు రాష్ట్రాల విజయాల ప్రేరణ తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలుపు బాటలో నడిపించడం కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్, పార్లమెంట్‌సభ్యులు మాణిక్యం ఠాగూర్ అన్నారు. విజయవాడ నుండి ఒంగోలులో యువజన కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొనటానికి వెళుతున్న మాణిక్యం ఠాగూర్, రుద్రరాజు, మస్తాన్‌వలి జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ రాకేష్ రెడ్డిల బృందానికి మార్గమధ్యంలో చిలకలూరిపేట పట్టణంలోని నరసరావుపేట సెంటర్లో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ నాయకత్వంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మాణిక్యం ఠాగూర్‌కు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి జంగా గౌతం సుంకర పద్మశ్రీ రాకేష్‌రెడ్డిలకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి కాంగ్రెస్ పాలిత రాష్ట్రంగా రూపొందించడం లక్ష్యంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జునఖర్గే ఆదేశాల మేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ పెద్దల సూచనలతో కృషి చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు బిజెపి తెదేపా వైకాపాల పాలనకు మధ్య గల వ్యత్యాసాన్ని ప్రజలు భేరీజు వేసుకొని తిరిగి కాంగ్రెస్ వైపు చూడటం ప్రారంభించారని అన్నారు. అంతేకాకుండా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుండడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రమే మేలు చేయ గలదనే విశ్వాసం కలుగుతుందన్నారు. అన్ని కమిటీల నిర్మాణం పూర్తి చేసి పార్టీని ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నామని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగమధుయాదవ్, పెదకూరపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పమిడి నాగేశ్వరరావు చిలకలూరిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు గోవిందు శంకర్ శ్రీనివాస్ ఉప్పుటూరి అనిల్‌కుమార్ జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరెడ్డి శ్రీరామ్‌రెడ్డి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి మల్లికార్జునరావు చిలకలూరిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాసరావు నాదెండ్ల మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈదర అమర్నాథ్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి అనిల్ కుమార్ ఇంటూరి భవాని వెంకటేష్ అన్నపురెడ్డి ఈశ్వర్ చిలకా నాగరాజు కారుచోల స్వప్న కుమార్ భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు షేక్‌బాషా ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి శశికుమార్, మైనారిటీ నాయకులు షేక్ నస్రుద్దీన్ షేక్ సిరాజ్ షేక్ బాజీ షేక్ నాగూర్ వలి షేక్ ఖాజాబుడే షేక్ ఉమర్ అలీ మహిళా కాంగ్రెస్ నాయకులు ఎలికా శివ పార్వతి షేక్ కరిమూన్ ప్రముఖ భారత నాట్య కళాకారిణి డాక్టర్ ప్రతిమ షేక్ మస్తాన్‌బి, జి పద్మజ, అద్దంకి పుష్పలత షేక్ నాగూర్‌బి షేక్ శివమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి భాస్కరరావు కుమ్మర శ్రీహరి మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు మంగళగిరి శ్రీనివాసరావు పల్లె పోగు రాజు సాగి నరసింహారావు తాళ్లూరి నాగేశ్వరరావు తాళ్లూరి రామారావు యస్సీ విభాగం నాయకులు కొల్లా బత్తుల అనిల్‌కుమార్ దావల యోసేపు ప్రత్తిపాటి నాగరాజు కంభంపాటి కోటయ్య దావల మరియ దాసు ఎర్రసాని కోటేశ్వరరావు ప్రత్తిపాటి తిరుపతయ్య రాష్ట్రస్థాయి పౌరాణిక రంగస్థల కళాకారులు రామిశెట్టి వెంకట సుబ్బారావు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మైనారిటీ నాయకులు కాంగ్రెస్లో చేరిక**

విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ముస్లిం మైనారిటీ నాయకులు హాజీ షేక్ సలాం యువ నాయకుడు షేక్ ఇమ్రాన్ 30 మంది కార్యకర్తలతో మాణిక్యం ఠాగూర్ గిడుగు రుద్రరాజు షేక్ మస్తాన్ వలిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాణిక్యం ఠాగూర్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రానున్నది టిడిపి -జనసేన ప్రభుత్వం: మాజీ మంత్రి “కన్నా”





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

రానున్న ఎన్నికల్లో టిడిపి -జనసేన ఘన విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. గురువారం రాత్రి ఆయన సత్తెనపల్లి పట్టణంలోని 17వ వార్డులో “బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారెంటీ” కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అన్నివర్గాల ప్రజలను ఒక్క అవకాశం పేరుతో జగన్మోహన్‌రెడ్డి వంచించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు జగన్ చేసిన మోసాలను గమనించి, వైసీపీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని “కన్నా” పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్-చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, నాయకులు చౌటా శ్రీనివాసరావు, రామ్ బుడే, శివప్రసాద్, నోముల వెంకటరమణ, కొండలు, తోట అంబిక, తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా వార్డులో పర్యటించిన కన్నాను స్థానిక ప్రజలు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు.



# జిల్లా పాస్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా పాస్టర్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం గురువారం పట్టణంలోని సమీక్ష ఫన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు నందమూరి క్రిస్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాస్టర్లు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. పాస్టర్ల సమస్యలను జిల్లా ఫెలోషిప్ అధ్వర్యంలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కే.నాగేశ్వరరావు, వర్ల ఆదాము,జే.జయరావు, టీ. రత్నకుమార్, జిల్లాలోని పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

# ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసేవరకు దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## న్యాయవాది నరిశేటి వేణుగోపాల్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక ఎ.పి.భూహక్కుల చట్టం పై ఎపి రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఏ.పి. భూహక్కుల చట్టాన్ని వెనుకకు తీసుకోమని, చట్టాన్ని చదవని, కొందరు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్నారని ప్రకటించడం హాస్యాస్పదం. ఎపి ప్రభుత్వం తాము చెప్పిన మాటల మీద కట్టుబడి ఉంటే ఈ చట్టం మీద బహిరంగ చర్చకు సిద్ధపడాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరిశేటివేణుగోపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...నీతిఆయోగ్ ఇచ్చిన నివేదికను అనుసరించి దేశంలో ఆంధ్ర ప్రదేశ్ లోనే మొదటి సారిగా భూహక్కుల చట్టాన్ని ప్రవేశ పెట్టామని, ప్రస్తుతం సివిల్ కోర్టులలో 66% భూ వివాదాల కేసులే ఉన్నాయని తద్వారా నేరాల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతుందని, తాము చేసిన రాజ్యాంగ వ్యతిరేక భూ హక్కు చట్టాన్ని ఎపి రాష్ట్ర ప్రభుత్వం సమర్ధించుకోవడం శోచనీయమన్నారు.

ఎపిలోని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వాలి. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయవాదులు, బాధిత ప్రజలు సంఘటితంగా ప్రజా వ్యతిరేక ల్యాండ్ టైటిలింగ్ చట్టం పై ఐక్య ఉద్యమాలకు సిద్ధమై పోరాట కార్యక్రమాలు ఉధృతం చేయవలసిన సమయం ఆసన్నమైందని, ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసేవరకు దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరిశేటివేణుగోపాల్ స్పష్టం చేశారు.

# జిల్లాలో జూదం, కోడిపందాలు నిషేదం

## జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్:

పల్నాడు జిల్లాలో సంక్రాంతి పండుగ సంధర్భంగా కోడి పందాలు, గుండాట, జూదం నిషేదించడం జరిగిందని జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖ ఆజ్ఞలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిషేధించిన కోడిపందాలు, జూదము, గుండాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు జూద క్రీడలు నిర్వహించవద్దని, కోడిపందాలను ప్రోత్సహించరాదన్నారు. అలాగే గతంలో కోడిపందాలు నిర్వహించిన, ఆడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ప్రజలు సంక్రాంతి పండుగను శాంతియుత వాతావరణంలో, సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవాలని కోరారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

వడ్డెరుల మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను మాచర్ల పట్టణంలో టీడిపి-జనసేన ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బూస రామాంజనేయులు టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, జనసేన మాచర్ల, వెల్దుర్తి, మండలాల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, లాలకృష్ణ వడ్డెర సంఘం నాయకులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నిరుపేదల ఆకలితీరుస్తూ మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్ న్యూస్

చిలకలూరిపేట: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ నిరుపేదల ఆకలి తీరుస్తోంది. ప్రతి నిత్యం వందలాదిమంది ఈ క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన నాణ్యమైన, రుచికరమైన భోజనం స్వీకరిస్తున్నారు. గురువారం ఈ క్యాంటీన్‌ను మునిసిపల్ కౌన్సిలర్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, నాయకులు ఆర్కే బాజి, వలి, బుజ్జా, నాగూర్‌లు పర్యవేక్షించి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ స్ఫూర్తితో మల్లెల రాజేష్‌నాయుడు పేదల ఆకలితీరుస్తున్నారని కొనియాడారు. జగనన్న భోజన క్యాంటీన్ ఎంతోమంది అభాగ్యులు, అన్నార్తుల ఆకలి తీరుస్తోందన్నారు. 28వ వార్డు వైఎస్సార్ సీపీ యూత్ ప్రెసిడెంట్ సుభాని ఖాన్, షేక్ బుడే, మాబు,క్యాంటీన్‌లో సేవలంది స్తున్నారు.

## నల్లపనేని వెంకటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

చిలకలూరిపేట పట్టణం లోని 7వ వార్డులో కుమ్మరి కాలనీకి చెందిన నల్లపనేని వెంకటేశ్వరరావు గుండెపోటుతో మరణిం చారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు వెంకటేశ్వరరావుమృతిపట్ల విచారం వ్యక్తంచేసి తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మల్లెల రాజేష్‌నాయుడుగారి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతిదేవి, పార్టీ సీనియర్ నాయకులు బుచ్చయ్య, మల్లెల కోటేశ్వరరావు, 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, వార్డు వైఎస్సార్‌సీపీ ప్రెసిడెంట్ బాషా, డీలర్ శ్రీను, షేక్ రహంతుల్లా తదితరులు వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అరపించారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ప్రకటించి ఆర్థికసాయం అందజేశారు.

## నకిలీ ఇంజిన్ ఆయిల్ పట్టివేత



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

మాచర్ల పట్టణంలోని స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ ఆటోమొబైల్ షాప్ పై పట్టణ సిఐ శరత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం దాడి చేశారు. 600 లీటర్ల నకిలీ ఇంజన్ ఆయిల్ డబ్బాలను పట్టుకున్నారు. క్యాస్ట్రాల్ కంపెనీకి చెందిన అధికారి ఈ విజయకుమార్ మాచర్ల పట్టణంలో అదే కంపెనీకి చెందిన నకిలీ ఇంజన్ ఆయిల్ అమ్ముతున్నట్లుగా తెలుసుకొని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ శరత్ కుమార్ తో పాటు ఎస్సై మరియు సిబ్బంది షాప్ పై దాడి చేసి ఆయిల్ డబ్బాలను సీజ్ చేశారు క్యాస్ట్రాల్ కంపెనీకి చెందిన అధికారి జి విజయకుమార్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ నుండి వచ్చానని కంపెనీ ఆదేశాల మేరకు పట్టణంలో నకిలీ ఆయిల్ అమ్ముతున్నట్లుగా తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తన వద్ద ఉన్న ఒరిజినల్ ఆయిల్ డబ్బాలను విలేకరులకు చూపించారు. సిఐ మాట్లాడుతూ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దర్యాప్తు అనంతరం వివరాలు తెలియజేస్తామన్నారు .

# రానున్న ఎన్నికల్లో వైసీపీ పతనం ఖాయం: యరపతినేని

గురజాల, మేజర్‌న్యూస్

వైసీపీ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విరక్తి చెందారని, వాళ్ల నాయకులే విసుగు చిందిపోయారని, రానున్న ఎన్నికల్లో వైసిపి పతనం తప్పదని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 15,16వ వార్డుల్లో "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యరపతినేని శ్రీనివాసరావు ప్రతి ఇంటికి వెళ్లి... ప్రజల సమస్యలు తెలుసుకుంటూ....తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, అరాచక ఆంధ్ర ప్రదేశ్ గా తయారుచేసిన జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు విసుగు చెందారని, రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. మహాశక్తి





పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ కింద నెలకు రూ.1500, తల్లికి వందనం" పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000, "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం అని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగాలు. ప్రతి నిరుద్యోగికి "యువగళం నిధి" కింద నెలకు రూ. 3,000, "అన్నదాత పథకం" కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ల ఆర్థిక సహాయం. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి... వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు, పేదలను సంపన్నులను చేస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, వాటి కౌన్సిలర్ నేలవెల్లి బోల్లయ్య, పోటు నాగేశ్వరావు, చావా రామారావు, జనసేన నాయకులు బడిదెల శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



చిలకలూరిపేట న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన మద్దుమాల నరేష్ అలి యాస్ పిచ్చయ్య అనే యువకుడు జాతీయ రహదారిపై చిలకలూరిపేట మండ లం రామచంద్రాపురం పరిధిలో ఉన్న లక్కీపెట్రోలు బంకు ఎదురుగా బుధవా రం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. విషయం తెలుసు కున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుగారు హుటాహుటిన బుధవారం రాత్రి చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కన్నీరు మున్నీరై విలపిస్తున్న కుటుంబాన్ని ఓదార్చారు. చిన్న వయసు లోనే నరేష్ అకాల మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. నరేష్ భౌతికకాయం వద్ద నివాళి అర్పించారు. ఆసుపత్రి వైద్యులు, పోలీసులతో మాట్లాడి మరణా నంతర పరీక్షలకు సంబంధించిన పక్రియ వెనువెంటనే పూర్తిచేసి పార్థివదే హాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని రాజేష్‌నాయుడుగారు సూచించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, పంగులూరి వెంగళరాయుడు, బొంతా రమణయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో చర్చించిన జిల్లా అధికారి ఐ మురళి



చిలకలూరిపేట మేజర్ న్యూస్

చిలకలూరిపేట మండలం పసమఱ్రు గ్రామం లో జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి శనగ మరియు పొగాకు పంటలను గురువారం పరిశీలించినారు. పంట నమోదు కార్యక్రమం ను పరిశీలించారు.రైతులతో చర్చించినారు. పంట నమోదు నిర్ణీత సమయంలో జరగాలని తెలిపినారు.పంట నమోదు వలన కలిగే ఉపయోగాలు రైతులకు వివరించారు.తర్వాత చిలకలూరిపేట నియోజక వర్గ పరిధిలో గల ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చరల్ లాబ్ ను సందర్శించి,రికార్డులను పరిశీలించారు.సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారిని ఏవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10000 ఆర్థిక సహాయం అందించిన జాన్ సైదా

చిలకలూరిపేట మేజర్ న్యూస్



కావూరు గ్రామానికి చెందిన దుండు మరియా దాసు కి ప్రమాదవశాత్తు ఒక కాలు తీసివేయడం జరి గింది.. వైద్య ఖర్చులకు మరియు కృత్రిమ కాలు చేయించుకోవడానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా. ఈ కార్యక్రమంలో జాలాది సుబ్బా రావు , పోతవరం సర్పంచ్ భాషా ,శేషిరెడ్డి ,బుజ్జి పాల్గొన్నారు.

# జగనన్న తోడు నిధులు విడుదల

- ◆పల్నాడు జిల్లాలో జగనన్న తోడు 8 వ విడతగా 16229 మంది
- ◆17 కోట్ల 17 లక్షల రూపాయలు జమ
- ◆22755 మంది లబ్దిదారులకు
- ◆54 లక్షల 72 వేల రూపాయలు వడ్డీ జమ



నరసరావుపేట, మేజర్‌న్యూస్

జగనన్న తోడు పథకం 8 వ విడత నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం క్యాంప్ కార్యాలయం నుంచి విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. నిరుపేద చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి వడ్డీ లేని రుణం ఇస్తున్నట్టు సీఎం వెల్లడించారు. ఏటా 10 వేల చొప్పున సున్నా వడ్డీకి రుణాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్ధిదారులకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.88.33 కోట్ల వడ్డీ చెల్లించిందని తెలిపారు. 16,73,576 మంది లబ్ధిదారులకు రూ.3,373.73 కోట్లు వడ్డీ లేని రుణాలు అందించామని చెప్పారు. ఇవాళ కొత్తగా 86 వేల మందికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న వారిలో 95 శాతం మంది తిరిగి చెల్లింపులు చేస్తున్నారని సీఎం జగన్ వెల్లడించారు.బిపల్నాడు జిల్లాకు సంబంధించి పల్నాడు జిల్లాకు సంబంధించి జగనన్న తోడు 8 వ విడత గా 16229 మంది లబ్ధిదారులకు 17 కోట్ల 17 లక్షల రూపాయలు జమ చేసినట్టు కలెక్టర్ వెల్లడించారు. 22755 మంది లబ్దిదారులకు 54 లక్షల 72 వేల రూపాయలు వడ్డీ జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ది దారులతో మాట్లాడుతూ ఎవరు ఎవరు ఎ ఏ వ్యాపారాలు చేస్తున్నారు , ఎంత ఆదాయం గడిస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఎ.పి.యం, సి,సి లతో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సమావేశాలలో 3 మాసలకోకసారు బంగారుతల్లి కాయక్రమం ద్వారా పిల్లల్లో రక్త హీనత శాతం తగ్గించేలా చర్యలు చేపట్టాలని, తల్లి తండ్రులలో అవగాహన కల్పించాలన్నారు. అదే విదముగా బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి వచ్చే విద్యాసంవత్సరం నాటికి బడిలో చేర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వడ్డీ రాయితికి సంబంధించి 54 లక్షల 72 వేల మరియు 8 విడత రుణాలకు సంబంధించి 17 కోట్ల 17 లక్షల భారీ చక్కులను లబ్ది దారులకు అందచేసారు.అనంతరం జిల్లా కలెక్టర్ డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలునాయాక్ మరియ శ్రీనిధి డైరెక్టర్ అనూషా తో కలసి శ్రీనిధి రీ-పేమెంట్ పెటియం మిషన్లను సంబంధిత సిబ్బందికి అందచేసారు.

## మల్లెల రాజేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసిన దేవాదాయ కమిటీ సభ్యులు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణం 38వ వార్డు పోలిరెడ్డిపాలెంలో వేంచేసి యున్న శ్రీసిద్ధిబుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు గురువారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దేవాలయ అభివృద్ధికి సంబంధించి చర్చించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు సోమరాజుపల్లి రాముశర్మ, మాజీ కౌన్సిలర్ తియ్యగూర అంజిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, తియ్యగూర శివారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, దేవిశెట్టి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## హారిక పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



వెల్దుర్తి, మేజర్‌న్యూస్

వెల్దుర్తిలోని హారిక ఈ టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేసి కోలాటాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హారిక మాట్లాడుతూ తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడేలా ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను తమ పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థులకు తెలుగు సాంప్రదాయాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఛైర్మన్ కేతావతు

పిడుగురాళ్ళ టౌన్, మేజర్‌న్యూస్

పట్టణానికి చెందిన కేతావతు శ్రీనివాస నాయక్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఛైర్ పర్సన్ పి శాంత కుమారి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భుజంగ నాయక్ బాణవత్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసనాయక్ పట్టణంలోని మీడియా సమావేశంలో మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఏపీ పీసీసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, పల్నాడు జిల్లా డీసీసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్, సుధాకర్, రాష్ట్ర సేవా దళ్ అధ్యక్షులు తియ్యగూర యలమందారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసనాయక్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మల్లెంశెట్టి లక్ష్మణరావు, షేక్ జాని భాషా తదితరులు అభినందించారు.

## టిడిపి హయాంలో గురజాలను

# రూ.2265 కోట్లతో అభివృద్ధి

**టిడిపి హయాంలోనే కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం**

**నియోజకవర్గంలో అంతర్గత రహదారుల నిర్మాణం**

**గురజాల ఆర్డీవో భవనం, పిఆర్ గెస్ట్‌హౌస్ నిర్మాణం**

**మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వెల్లడి**



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ పాలనేనని గురజాల మాజీ ఎమ్మెల్యేయరపతినేని శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించిన యరపతినేని, గురజాల నియోజకవర్గంలో జరిగిన జరుగుతున్న అభివృద్ధి విషయంపై కూడా మాట్లాడారు. 2014-2019 తెలుగుదేశం పాలనలో గురజాల నియోజకవర్గాన్ని రూ.2265 కోట్లతో అభివృద్ధి చేసినట్లుగా తెలిపారు. అన్ని పుష్కర ఘాట్లను ఆధునికరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కమ్యూనిటీ హాల్స్, అంతర్గత రోడ్ల నిర్మాణం, గురజాల ఆర్డీవో భవన నిర్మాణం, పిఆర్ గెస్ట్ హౌస్ నిర్మాణం చేయటంతో పాటుగా గురజాల దాచేపల్లి పిడుగురాళ్ల హాస్పిటల్ భవన్ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. అభివృద్ధి అంటే అన్ని అంశాలు ఉంటాయని యరపతినేని నేను అన్నారు. వైసిపి పాలన ఎలా ఉందంటే ప్రజా వేదిక కూల్చివేతతో మొదలై, జగన్ ఋషికొండను బోడిగుండు చేశాడన్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ... అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిడిపి నేతలపై అక్రమ కేసులు అధిక ధరల పెంపుతో ప్రజల్లో వ్యతిరేకత మూట కట్టుకున్నాదన్నారు. ఏపీ ప్రజలకు వైఎస్సార్సీపీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్రబాబు నాయుడు గారు రా. కదలిరా... ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. "రా కదలిరా" బహిరంగ సభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను ఎత్తిచూపుతున్నాడన్నారు జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ రా కదలిరా బహిరంగ సభలకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొని తెలుగుదేశం పార్టీని ఆశీర్వదిస్తున్నారన్నారు. వెల్లువెత్తిన జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకుని పోతుంది. సభలకు వచ్చే జనాన్ని చూసి తాడేపల్లి పిల్లిలో వణుకుడు మొదలైందన్నారు.ఇదే తెలుగుదేశం పార్టీ తొలివిజయమని తిరుపతి నేను వ్యాఖ్యానించారు. పల్నాడు జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నాం. రాబోయేది తెలుగుదేశం జనసేనా ప్రభుత్వమే అన్నారు. జిల్లా ప్రజల స్పందన జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం అన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కటి కూడా రాలేదు. ముందుగా ఉన్న పరిశ్రమలు వైసీపీ నాయకులు అవినీతికి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. వైసీపీ పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. ఇసుక, గ్రానైట్ ల మైనింగ్ పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేశారు. వైకాపా పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడి తెదేపా పాలనలో మన రాష్ట్రానికి స్వర్ణ యుగం తేవాలన్నారు.

# జగనన్న నమ్మిన మరో బీసీ నేత రాజకీయ బలి

**ఇప్పటికైనా బీసీలు తెలుసుకోవాలి**

**పైకి మాత్రమే బీసీ పై ప్రేమ.. లోపల వ్యతిరేకి**

**టిడిపి జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి**



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

జగనన్నను నమ్మిన మరొక బీసీ నేత రాజకీయంగా బలయ్యారని, ఇప్పటికైనా బీసీలు తెలుసుకోవాలని టిడిపి జాతీయ క్రమశిక్షణ సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీలపై ప్రేమ ఉన్నట్లు పైకి నటిస్తున్నాడని, లోపల బీసీ వ్యతిరేకి అన్నారు. పొమ్మన లేక పొగ పెట్టినట్లు తమ పార్టీలో బీసీలు ఎదుగుతున్నారన్న భావనతో వారిపై ఏదో ఒక నెపం నెట్టి వారిని రాజకీయంగా అణగదొక్కుతున్నా డని ఆరోపించారు. మంచి పేదల వైద్యులుగా పేరు పొందిన బీసీ వర్గానికి చెందిన డాక్టర్ సంజీవ్ కుమార్‌ను ఏ విధంగా అవమానించి పార్టీ నుంచి బయటికి పంపించే విధానాన్ని అమలు చేశారు. ఈ రాష్ట్రంలో ఉన్న బలహీనవర్గాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ సంజీవ్ కుమార్ కర్నూలు ఎంపీ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వెనుకబడిన వారి నీ నేను కోరుతున్న విద్యాపరంగా కష్టపడి మంచి డాక్టర్ గా పేరున్న సంజీవ్ కుమార్ గారిని 2019లో ప్రజలు ఎంపీగా గెలిపిస్తే తన ఐదు సంవత్సరాల పదవీకాలంలో రెండుసార్లు మాత్రమే కలవటానికి అవకాశం ఉందని ఆయన చెప్పటం బాధాకరమన్నారు. పార్లమెంటుసభ్యుడుకి ముఖ్యమంత్రి దర్శన భాగ్యం లేకపోతే సామాన్య ప్రజలకి, ముఖ్యంగా అనగారిన వర్గాలకి ఆ ముఖ్యమంత్రి ఏ విధంగా సహాయం చేస్తాడో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనకబడిన వర్గాల రిజర్వేషన్స్ లో కోత 75వేల కోట్ల రూపాయల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారుమర్లించటం, ఆర్థికంగా లక్ష రూపాయలు సబ్సిడీతో కూడిన రుణాలని ఇవ్వకపోవడం, బీసీలకు సంబంధించిన రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభించకపోవడం, అదేవిధంగా వెనకబడిన వర్గాల సంబంధించిన విదేశీ విద్య పథకాన్ని అమలు చేయకపోవడం, రాజకీయంగా ఎదుగుతున్న బీసీ నాయకులను హత్య చేయటం ఇలాంటి చర్యలు అప్రజా స్వామికమన్నారు. అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర లాంటి నాయకుల్ని అక్రమ కేసులు పెట్టి వేధించటం చూస్తుంటే బీసీలపై జగన్మోహన్ రెడ్డికి ఎంత నమ్మకం ఉందో గ్రహించాలని కోరారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం ఇస్తున్న వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఏ విధంగా వైవి సుబ్బారెడ్డి అవమానపరిచాడు బహిరంగ వేదిక మీద కోట్లాదిమంది వెనకబడిన ప్రజలు చూడడం జరిగిందన్నారు.రాబోయే రోజులలో ముఖ్యమైన బీసీ నేతలు వైకాపాని వదిలిపెట్టి పోవటం జరుగుతుందన్నారు. 2024లో జరగబోయే ఎన్నికల లో బలహీనవర్గాల అందరూ ఏకమై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని గుంటుపల్లి జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు.

## పాత్రికేయులు సమాజ సేవకులు:డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్**

పాత్రికేయులు సమాజ సేవకులు అని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం ఆయన నేటి దినపత్రిక సూర్య ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను వెలికి తీయటంలో నేటి దినపత్రిక సూర్య పేపర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. నిష్పక్షపాతంగా ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతుందన్నారు. ఈసందర్భంగా నేటి దినపత్రిక సూర్య యాజ మాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

